క్లుప్తంగా

వెలవెలబోయిన పోలింగ్ కేంద్రాలు



అశ్వారావుపేటరూరల్: ఓటర్లు లేక వెలవెలబోతున్న అనంతారం కేంద్రం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని కొత్తూరు, అనంతారం, అశ్వారావుపేట మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలు ఓటర్లు రాకపోవడంతో వెలవెలబోయాయి. ఉదయం 11 గంటలకే అశ్వారావుపేటలోని 161, 163 పోలింగ్ కేంద్రాలు ఓటర్లు లేక ఖాళీగా కనిపించాయి. గుమ్మడవల్లి పంచాయతీ కొత్తూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కేంద్రంలో మధ్యాహ్నం 1గంటకు, అనంతారం గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రం మధ్యాహ్నం 2గంటలకే ఓటర్లు ఖాళీ అయ్యారు.

అశ్వాపురం: గౌతమీనగర్ కాలనీలోని ఐదు పోలింగ్ కేంద్రాలలో అత్యల్పంగా సుమారు 35 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. దీంతో ఆయా కేంద్రాలు ఓటర్లు కనిపించక వెలవెలబోయాయి.

సెల్ఫీ మోడ్..!



అశ్వారావుపేటరూరల్: ఓటు వేసి.. సెల్‌ఫోన్‌లో సెల్ఫీ దిగుతున్న యువతులు

అశ్వారావుపేటరూరల్: లోక్‌సభ ఎన్నికల్లో యువ ఓటర్లు తమ ఓటు వేసేందుకు ఎంతో ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో అశ్వారావుపేట మండలం కొత్త మామిళ్లవారిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో.. ఇదే గ్రామానికి చెందిన యువతులు గంటల కొద్ది క్యూలైన్లో నిలబడి తొలిసారిగా వచ్చిన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం బయటకు వచ్చి ఓటు వేసిన స్నేహితులంతా కలిసి సెల్‌ఫోన్‌లో సెల్ఫీ దిగి, సంతోషం వ్యక్తం చేశారు.

పునర్వసు కల్యాణం

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పునర్వసు నక్షత్ర సందర్భంగా సోమవారం మాస కల్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాలను మండపంలోకి తీసుకుని వచ్చారు. కల్యాణోత్సవంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, యూత్రా ధారణ, యజ్ఞోపవీత ధారణ, స్వామి వారి అమ్మవారి ప్రవర్లు తదితర కార్యక్రమాలు చేపట్టి కల్యాణతంతు నిర్వహించారు. ఆలయ అధికారి అనిల్‌కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, వెంకట్రామాచార్యులు, ఆలయ ఇన్‌చార్జ్ ప్రసాద్, సిబ్బంది శివ, రాము పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



అశ్వాపురం: గొందిగూడెం గ్రామంలో క్యూలైన్‌లో కూర్చున్న మహిళా ఓటర్లు



అశ్వారావుపేట: పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. వేసవి ఎండవేడిమికి భయపడిన ఓటర్లు వేకువజామునే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులతో సహా ఓటర్లు బారులుదీరారు. మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. మళ్లీ సాయంత్రం వేళ పోలింగ్ సరళి పెరిగింది. చుదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలీస్ అధికారులు బందోబస్తును సమీక్షించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వారివారి ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: ఊట్లపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన మహిళా ఓటర్లు



భద్రాచలంఅర్బన్: మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్



అశ్వాపురం: ఓటు వేసిన ఎంపీపీ సుజాత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య



దుమ్ముగూడెం: పైదిగూడెం పోలింగ్ స్టేషన్‌కు ట్రాక్టర్‌పై వచ్చిన ములకనాపల్లి ఓటర్లు



భద్రాచలంఅర్బన్: ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడిన ప్రజలు



చంద్రుగొండ: 121 ఏళ్ల వృద్ధుడు ఇబ్రహీం



అశ్వాపురం: 101 ఏళ్ల వృద్ధురాలు



కరకగూడెం: విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న అధికారులు



చంద్రుగొండ: సీతాయిగూడెంలో పార్టీ శ్రేణులతో మాట్లాతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వారావుపేటరూరల్: వినాయకపురంలో లైన్‌లో నిలబడలేక అరుగుపై కూర్చున్న మహిళలు



అన్నపురెడ్డిపల్లి: చంటిపిల్లతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న బాలింత



ములకలపల్లి: ఓటేసేందుకు వస్తున్న వృద్ధుడికి సహకరిస్తున్న బాలుడు



మణుగూరుటౌన్: పైలట్‌కాలనీలో పోలింగ్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్



అశ్వారావుపేటరూరల్: మామిళ్లవారిగూడెం పోలింగ్ కేంద్రంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్



దమ్మపేట: మారప్పగూడెంలో వీల్‌చైర్‌లో దివ్యాంగుడిని తీసుకొస్తున్న పంచాయతీ సిబ్బంది



అశ్వారావుపేటరూరల్: నందిపాడులో ఆటో కోసం పడిగాపులు కాస్తున్న మహిళలు



భద్రాచలంఅర్బన్: వీల్‌చైర్‌లో వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్న వృద్ధుడు



దుమ్ముగూడెం: సరిహద్దు గ్రామం పైదిగూడెంలో పోలీసుల బందోబస్తు



చంద్రుగొండ: బందోబస్తుపై పోలీసులకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ అబ్దుల్ రహెమాన్



కరకగూడెం: ఓటేయడానికి ట్రాక్టర్‌లో వెళ్తున్న వృద్ధురాలు, ఓటర్లు



గుండాలలో పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



బూర్గంపాడులో ఓటు వేసేందుకు క్యూ కట్టిన మహిళలు



దుమ్ముగూడెం: గౌరారం పోలింగ్ బూత్‌లో తొలిసారి ఓటువేసిన లింగాపురం యువతులు



మణుగూరురూరల్: ఓటు హక్కు వినియోగించుకున్న తహసీల్దార్ రాఘవరెడ్డి



అన్నపురెడ్డిపల్లి: ఓటు వేసేందుకు లైన్‌లో నిలుచున్న మహిళా ఓటర్లు



అశ్వారావుపేటరూరల్: ఓటు వేశామని సిరా చుక్క చూపుతున్న ఓటర్లు



కరకగూడెం: సాయంత్రం 4 గంటల తరువాత పోలింగ్ కేంద్రం గేట్ మూసేసిన అధికారులు



భద్రాచలంఅర్బన్: ఈవీఎంలను స్ట్రాంగ్ రూంకు తరలిస్తున్న సిబ్బంది



అశ్వారావుపేట: పోలీసు భద్రతతో ఈవీఎంలను తరలిస్తున్న దృశ్యం

సరిహద్దులో పోలింగ్ సక్సెస్



చర్లరూరల్: సమస్యాత్మక తిప్పాపురం పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన మహిళా ఓటర్లు

- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కదలిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలు దూరమైనా లెక్కచేయని వైనం
- కట్టుదిట్టమైన భద్రతతో పోలీసులు ఫోకస్

చర్ల/చర్లరూరల్: ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. అయితే మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చర్ల మండలంలోని అత్యంత సమస్యాత్మకమైన తిప్పాపురం, పెదమిడిసిలేరు, దానవాయిపేట, ఆర్.కొత్తగూడెం, ఉంజుపల్లి పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ పోలీసుల భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసింది. చర్ల ఏజెన్సీ ఏరియాలో ఎన్నికలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పవచ్చు. ముఖ్యంగా మావోయిస్టు ప్రాంతమైన చర్ల మండలంలో పోలీసులు, భద్రతా బలగాలు ముఖ్య భూమిక పోషించారనే చెప్పాలి. చర్ల నుంచి ఉంజుపల్లి, చర్ల నుంచి తిప్పాపురం, కలివేరు నుంచి పెదమిడిసిలేరు, ఆర్ కొత్తగూడెం నుంచి చింతగుప్ప మార్గాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించడంతో పాటు ఆయా మార్గాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో పెద్ద ఎత్తున తనిఖీలను నిర్వహించారు. కాగా, చర్ల మండల కేంద్రం కంటే ఏజెన్సీ గ్రామాల ప్రజలే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎక్కువగా రావడం విశేషం. చర్ల మండలంలో అత్యధిక ఓటర్లు ఉన్న తిప్పాపురం పోలింగ్ కేంద్రంలో మొత్త 1377 ఓట్లకుగాను 936 మంది ఓటును వినియోగించుకున్నారు. అత్యధిక ఓటర్లు ఉన్న తిప్పాపురంలో ఒకటే పోలింగ్ కేంద్రం ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఓటర్లు కోరారు.



చర్లరూరల్: పోలీసు బందోబస్తు నడుమ ఈవీఎంలను తరలిస్తున్న దృశ్యం



చర్లరూరల్: ఓటు వేసేందుకు మూడు కిలోమీటర్ల నుంచి నడిచి వస్తున్న ఆదివాసీ ఓటర్లు..



చర్ల: ఉంజుపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలు



చర్ల: ఓటు వేసేందుకు 4 కిలోమీటర్ల దూరం నుంచి ఉంజుపల్లికి వచ్చిన దివ్యాంగుడు

తొలి ఓటరు మనోగతం

పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారిగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి సారిగా ఓటు వేయడం, వేలిపై సిరా అంటడం ఓ సరికొత్త అనుభూతి. సమాజంతో తామూ బాధ్యతగా మెలిగామని, పాలకులను నియమించడంతో తామూ భాగస్వాములమయ్యామనే భావనను ఆ అనుభూతి కలిగిస్తుంది. ఈ అనుభవాలు నూతనంగా ఓటు వేసిన వారిలో కనిపించాయి. వారి మనోగతం వారి మాటల్లోనే..



అశ్వారావుపేటరూరల్: ఓటర్ స్లిప్‌లు చూపిస్తున్న తొలిసారి ఓటు వేసిన యువతులు

అన్ని వర్గాల అభివృద్ధే ప్రామాణికం



చదువుకున్న యువతకు ఉద్యోగం, కాంట్రాక్ట్ కార్మికులకు జీతాల పెంపు, దశాబ్దాలుగా నిలిచిన ప్రధాన సమస్యల పరిష్కరిస్తారన్న నమ్మకం ఉన్న వ్యక్తికి నా మొదటి ఓటు వేశాను. మహిళలకు సమాన అవకాశాలు, దేశంలో ఉపాధి కల్పన కోసం ప్రజా గొంతుకై పోరాడే వ్యక్తికి ఓటు వేశాను.

– విశ్వలోహిత, మణుగూరు

సరికొత్త అనుభూతి..

తొలిసారి ఓటు వేయడం సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. ప్రతి ఎలక్షన్ లోనూ ఖచ్చితంగా ఓటేస్తాను. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

– కోండ్రు వంశి, రింగిరెడ్డిపల్లి గ్రామం, ములకలపల్లి

ఆనందంగా ఉంది..

మొదటిసారి ఓటేయడం చాలా ఆనందంగా ఉంది. జీవితంలో ఇదో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటేయాలి.

– పెంకె సింధూరి, ములకలపల్లి

ఓటు నా బాధ్యత..

తొలిసారి నాకు ఓటు హక్కు వచ్చింది. ఓటు వేయడం నా బాధ్యతగా భావించాను. సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాను.

– సాయికృష్ణ, డిగ్రీ విద్యార్థి, భద్రాచలం

తొలిసారి ఓటు వేశాను..

ఈ సారి నాకు ఓటు హక్కు వచ్చింది. తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం నాకు సంతోషంగా ఉంది. ఉదయమే పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశాను. నేను వచ్చే సమయానికి పోలింగ్ కేంద్రం వద్ద చాలా మంది ఓటర్లు వరుసలో ఉన్నారు. అయినప్పటికీ ఎలాంటి విసుగూ రాలేదు. బాధ్యతగా భావించి ఓటు హక్కును వినియోగించుకున్నాను. రెండు మూడు రోజులుగా తొలి ఓటు ఎవరికి వేయాలని ఆలోచించి నిర్ణయం తీసుకున్నాను.

– నవ్య, బీటెక్ విద్యార్థిని, భద్రాచలం

మెరుగైన దేశ పాలన కోసం..

నా మొదటి ఓటు హక్కును మెరుగైన దేశ పాలన కోసం వినియోగించుకున్నా. ప్రజాస్వామ్య, బాధ్యతాయుతమైన ప్రభుత్వాలను నిర్మించేందుకు నా వంతుగా ఉపాధి కల్పిస్తుందన్న, అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతుందన్న నమ్మకం ఉన్న వ్యక్తులకు ఓటు వేశాను. మొదటిసారి ఓటుతో చేతిపై సిరాచుక్క అనుభూతి కొత్తగా ఉంది. పాలకుల ఎంపికలో భాగస్వామినవడం ఆనందాన్నిచ్చింది. వేలిపై సిరా చుక్కతో నేను బాధ్యత గల పౌరుడిగా గర్వపడుతున్నాను.

– శశాంక్, మణుగూరు

కర్తవ్యం నిర్వర్తించాం

తొలిసారి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయడం ఆనందాన్నిచ్చింది. ఎంతో ఉద్వేగాలకు గురయ్యాము. బూత్‌లో ఓటు వేయాలని అధికారులు మార్గనిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన సంఘటనలు, మేము అనుసరించిన వార్తల ఆధారంగా ఓటు ఎవరికి వేయాలని అనే నిర్ణయం తీసుకున్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో మా కర్తవ్యం మేము నిర్వర్తించినందుకు గర్వంగా ఉంది. ఓటు వేసి మా డ్యూటీ చేశాం.

– అనుముల పూజిత, నిఖిత, మణుగూరు